“ప్రపంచపు చివరి కాలము లో, వయస్సులో చిన్నవారు మరియు బుద్ధిలో మూర్ఖులు అయిన ఒక ప్రజ పుట్టుకొస్తుంది. వారు (తమ వాదనలో) అందరికంటే ఉత్తమమైన ప్రసంగాన్ని (అంటే ఖురాన్) ఉపయోగిస్తారు; వేట జంతువు శరీరం నుండి బాణం దూసుకు పోయిన విధంగా వారు ఇస్లాం నుండి వెళ్ళిపోతారు

అలీ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖన: “ఒకవేళ నేను రసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వారి నుండి ఏమైనా ఉల్లేఖిస్తున్నట్లైతే, వారి గురించి అసత్యం పలకడం కన్నా ఆకాశం నుండి భూమిపై పడిపోవడాన్ని ఇష్ట పడతాను. కానీ మీకూ నాకూ మధ్య ఉన్న విషయాల గురించి మాట్లాడుతున్నట్లైతే, నిశ్చయంగా యుధ్ధమంటేనే తంత్రము మరి. రసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా పలుకగా నేను విన్నాను: “ప్రపంచపు చివరి కాలము లో, వయస్సులో చిన్నవారు మరియు బుద్ధిలో మూర్ఖులు అయిన ఒక ప్రజ పుట్టుకొస్తుంది. వారు (తమ వాదనలో) అందరికంటే ఉత్తమమైన ప్రసంగాన్ని (అంటే ఖురాన్) ఉపయోగిస్తారు; వేట జంతువు శరీరం నుండి బాణం దూసుకు పోయిన విధంగా వారు ఇస్లాం నుండి వెళ్ళిపోతారు. వారి విశ్వాసం వారి గొంతులను దాటి వెళ్ళదు. మీరు వారిని ఎక్కడ ఎదుర్కొన్నా, వారిని చంపండి, ఎందుకంటే వారిని చంపడం, తీర్పు దినమున, వారిని చంపిన వారికి ప్రతిఫలం గా మారుతుంది.” [ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ మరియు ముస్లిం నమోదు చేసినారు]

అమీరుల్ ము’మినీన్ అలీ బిన్ అబీ తాలిబ్ (రదియల్లాహు అన్హు) ఇలా తెలియజేస్తున్నారు: “నేను ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) నుండి ఏమైనా ఉల్లేఖిస్తున్నట్లు మీరు విన్నట్లైతే, నేను భావగర్భితముగా అలంకారిక భాషను ఉపయోగించను, లేదా సూచనల రూపములో అస్పష్టమైన ప్రకటనలు చేయను; లేదా విషయాన్ని పరోక్షంగా చెప్పను. నిశ్చయంగా నేను స్పష్టంగా మాత్రమే మాట్లాడుతాను. రసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహి వసల్లం) నుండి ఉల్లేఖిస్తూ ఆయన (సల్లల్లాహు అలైహి వసల్లం) గురించి అసత్యాలు పలకడం కంటే నేను ఆకాశం నుండి భూమిపై పడిపోవడం నాకు సులభమైనది మరియు తేలికైనది. అయితే, నాకు మరియు ప్రజలకు మధ్య ఉన్న విషయాల గురించి నేను మాట్లాడితే, మరి యుద్ధమంటేనే తంత్రము; నేను అలంకారిక భాష, సూచనలు లేదా ద్వంద్వ అర్థ ప్రకటనలను ఉపయోగించవచ్చు. రసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా పలుకగా నేను విన్నాను: కాలం చివరలో, ఒక యువత వస్తుంది, వారు వయస్సులో చిన్నవారై ఉంటారు మరియు తెలివితేటలలో బలహీనంగా ఉంటారు. వారు ఖురాన్ నుండి పదాలను ఉటంకిస్తూ ఉంటారు, ఖుర్’ఆన్ ను తరచుగా పఠిస్తారు, కానీ బాణం దాని లక్ష్యం గుండా దూసుకు వెళ్ళినట్లుగా వారు ఇస్లాంను విడిచిపెట్టి దాని హద్దులను అతిక్రమిస్తారు. వారి విశ్వాసం వారి గొంతులను దాటి వెళ్ళదు. మీరు వారిని ఎక్కడ ఎదుర్కొన్నా, వారిని చంపండి, ఎందుకంటే వారిని చంపడం, పునరుత్థాన దినమున, చంపిన వానికి ప్రతిఫలంగా మారుతుంది.

http://www.sunnah.global/hadeeth/te/show/65868